ఎడిటర్ :
మంచె శరత్ చంద్ర
సంపుటి : 14
సంచిక : 03
పేజీలు : 5 వెల రూ. 2/-
గురువారం
28 ఏప్రిల్ 2026
PUBLISHED FROM :
HYDERABAD

AM న్యూస్
ప్రతిదినం ప్రత్యేకం
www.amnews7.com

## ఈవీ బస్సులు కాలుష్య రహిత ప్రాంతంగా మార్చేందుకు దోహదపడతాయి...

కూకట్పల్లిలో డిపో ఏర్పాటు కోసం స్థల సేకరణ...
ఇవి బస్సుల ప్రారంభోత్సవంలోమంత్రి పొన్నం ప్రభాకర్



2 లో

### అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రాంపై

# కేంద్రమంత్రితో చర్చించిన సీఎం రేవంత్

ఏఎం న్యూస్ / హైదరాబాద్ : అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రాం కింద తెలంగాణలో టీ-ఫైబర్ ప్రాజెక్టు అమలుపై కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి పలు కీలక అంశాలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి బలమైన హైస్పీడ్ ఇంటర్నెట్ అందించాలనే అంశంపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రాం అమలుకు సంబంధిత ఒప్పందాన్ని త్వరితగతిన కుదుర్చుకోవడం, పెండింగ్‌లో ఉన్న నిధుల విడుదల వేగవంతం తదితర అంశాలపై చర్చించారు. మండలం నుంచి గ్రామ పంచాయతీ రింగ్ నెట్‌వర్క్ ఆస్తులను డిజిటల్ భారత్ నిధికి బదిలీ చేసేందుకు స్పష్టమైన విధానం ఏర్పాటు చేయడంపై కేంద్రమంత్రితో సీఎం ప్రస్తావించారు. దీనిపై సింధియా సానుకూలంగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం అన్నివిధాలుగా సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.



# పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో సభ్యత్వ నమోదు ప్రక్రియ..

## వచ్చే ఎన్నికల్లో పదికి పది స్థానాలు గెలవాలి : హరీశ్ రావు.

ఏఎం న్యూస్ / హైదరాబాద్ : ఉమ్మడి మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు పిలుపు నిచ్చారు. నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు పూర్తి సహకారం అందించుకుంటూ సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. నియోజకవర్గాల వారీగా నియమితులైన సమన్వయకర్తలు స్థానిక నాయకత్వంతో మమేకమై, ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. ప్రతీ ఒక్క నాయకుడు, కార్యకర్త కొంత సమయం కేటాయించి గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు.

ఈ సారి సాధారణ సభ్యత్వానికి రూ. 10, క్రియాశీలక సభ్యత్వానికి రూ.50 రుసుముగా నిర్ణయించినట్లు తెలిపారు. సభ్యత్వ నమోదు ప్రక్రియను పార్టీ పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో చేపడుతోంది. స్పాట్‌లో లైవ్ ఫోటో తీసుకోవడంతోపాటు ఓటరు వివరాలు కూడా అక్కడే నమోదవుతాయి. దీని ద్వారా మెంబర్‌షిప్ డ్రైవ్ అత్యంత పారదర్శకంగా జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా ఈ మెంబర్‌షిప్ డ్రైవ్ పూర్తి చేస్తే.. అది రాబోయే ఎన్నికల్లో పార్టీకి ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.

వచ్చే ఎన్నికల్లో పదికి పది స్థానాలు సాధించేలా.. ఉమ్మడి మెదక్ జిల్లాలో మనం ఇప్పటికే 7 స్థానాలు గెలుచుకున్నామని, వచ్చే ఎన్నికల్లో పదికి పది స్థానాలు సాధించేలా ఇప్పటి నుంచే పునాదులు వేయాలని హరీశ్ రావు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటం, గ్రామాల్లో వడ్ల కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగుతున్నందున.. రైతులు, కార్యకర్తలకు ఇబ్బంది లేకుండా జూన్ మొదటి వారంలో సభ్యత్వ నమోదు శిక్షణా కార్యక్రమాలను ప్రారంభిద్దామని చెప్పారు. ఆన్‌లైన్ నమోదు విధానంపై నాయకులకు, కార్యకర్తలకు పూర్తి స్థాయి అవగాహన కల్పించేందుకు ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మిగతా 2లో..



### హైదరాబాద్ నగరాన్ని

# విశ్వ నగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ఏకైక లక్ష్యం

## అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందేలా చర్యలు - ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు..

2 లో



## ఈవీ బస్సులు కాలుష్య రహిత
# ప్రాంతంగా మార్చేందుకు దోహదపడతాయి

ఏ ఎం న్యూస్ కూకట్పల్లి : ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా కాలుష్య రహిత ప్రాంతంగా మార్చేందుకు ఇకపై ఈవీ బస్సులు కీలక పాత్ర పోషిస్తాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలో కూకట్పల్లి డిపోకు చెందిన 60 ఎలక్ట్రికల్ బస్సులను బుధవారం మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా రవాణాలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కూకట్పల్లి డిపో విస్తరణలో భాగంగా ఐదు ఎకరాల స్థలంలో కొత్త డిపో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలిపారు. కూకట్పల్లి ప్రాంతాన్ని కాలుష్య రహిత ప్రాంతంగా మార్చేందుకు ఇకపై ఈవీ బస్సులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఆర్టీసీ సంస్థ అభివృద్ధి కోసం ప్రతి ఉద్యోగి కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. త్వరలోనే కార్మికుల సమస్యలన్నీ పరిష్కారమవుతాయని హామీ ఇచ్చారు. టిపిసిసి ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత




ఆర్టీసీలో అనేక సంస్కరణలు చేపట్టామని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో 545 ఈవీ బస్సులు నడుస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మరో 2,200 ఈవీ బస్సులను ప్రవేశపెట్టేందుకు చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. నగరంలో కొత్త కాలనీలు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని బండి రమేష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాసిమెంట్ కార్మికుల ఆందోళన
## జీతాలు పెంచాలంటూ కర్మాగారం ముందు ధర్నా

ఏఎం న్యూస్ / హైదరాబాద్ : ఎన్నాళ్లు చేసిన అదే కూలి ? అదే స్థాయి, తమ లాభమే కానీ కార్మికుల కష్టం పట్టదా ? అంటూ కార్మికులు నిరసన చేపట్టారు. యలమంచిలి మండలంలోని ములకలపల్లి గ్రామంలో ఉన్న మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద మంగళవారం కార్మికులంతా తమ విధులను ఆపేసి యాజమాన్యం తీరును నిరసిస్తూ మెయిన్ గేట్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సంస్థలో వేరు వేరు కాంట్రాక్టర్ల ద్వారా దాదాపు 500 మంది పైగా రోజు వారి కూలితో పని చేస్తున్నారని కార్మికులు తెలిపారు. తామంతా సంస్థలో చేరి ఎన్ని సంత్సరాలయినా అదే స్థితిలో ఉన్నామని, చేరినప్పుడు ఉన్న కూలీనే ఇప్పటికీ ఇస్తున్నారు తప్ప ఏమాత్రం పెంచలేదని చెప్పారు. ఇప్పటివరకు సంస్థలో స్కిల్డ్ రూ.703, సెమీ స్కిల్డ్ రూ.560, అన్ స్కిల్డ్ రూ.470 మాత్రమే ఇస్తూ ఎలాంటి వారంతాపు సెలవులు లేవు, అనారోగ్య సెలవులు లేవు, ఏరోజు వస్తే ఆరోజు మస్తరు పద్దతిలో నడుపుతున్నారని వివరించారు. ఈ కాంట్రాక్టు కార్మికులు ఏ స్థాయిలో చేరారో, మూడు, ఐదు, ఎనిమిది ఎన్ని సంవత్సరాలు గడిచినా అదే స్థాయిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు సంత్సరాలుగా ఎలాంటి కూలి పెంపు లేకుండా ఇటీవల రోజుకి రూ.9 పెంచుతూ, ఇది జూన్ నెల నుంచి అమలవుతుందని యాజమాన్యం ప్రకటించిందని తెలిపారు. ఈ పద్ధతి నచ్చని కార్మికులు తమ విధులు బహిష్కరించి ఉదయం నుంచి మండుటెండలోనే నిరసనలు తెలుపుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారంతపు సెలవుతో కూడిన నెల వారి జీతం చెల్లించాలి. 2 సంవత్సరాలు దాటి పని చేస్తున్న వారిని తరువాత స్థాయికి పంపాలి. యూనియన్ ఏర్పాటుకి అవకాశం కల్పించాలని కార్మికులు కోరారు.

## ఎండల తీవ్రత మరింత పెరుగుదల

రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక ఉష్ణోగ్రతలు

ఏఎం న్యూస్ / హైదరాబాద్ : ఈ ఏడాది నైరుతి రుతుపవనాల రాక మరింత ఆలస్యమయ్యే పరిస్థితులు ఉన్నట్టు వాతావరణశాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. దీంతో ఎండల తీవ్రత మరింతగా కొనసాగనుంది. వరుసగా రోహిణి రెండోరోజు కూడా ఎండలు మండుతున్నాయి. నిజానికి రుతుపవనాలు ఈనెల 26న కేరళ తీరాన్ని తాకుతాయని అంచనా వేసినప్పటికీ వాతావరణ మార్పులతో, జూన్ 5నుంచి 10 వరకు నైరుతి రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉన్నదని తెలిపింది. జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్‌లో ఎల్‌నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదయ్యే సూచనలున్నట్టు హెచ్చరించింది. 20 జిల్లాల్లో 45 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు కాగా, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాంలో అత్యధికంగా 46.5 డిగ్రీలు, మంచిర్యాల జిల్లా దండేపల్లిలో 46.4, సూర్యాపేట జిల్లా మద్దిరాలలో 46.4, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో 46.3, ఖమ్మం జిల్లా ఏన్కూర్‌లో 46.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని తెలిపింది. రాష్ట్రంలో మరో నాలుగురోజులపాటు తీవ్రమైన ఎండలు, వడగాలులు ఉంటాయని వాతావరణశాఖ వెల్లడించింది. దీంతో ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసినట్టు తెలిపింది.రాష్ట్రవ్యాప్తంగా వడదెబ్బ మృతుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. ఈ క్రమంలోనే ఆదివారం ఒక్కరోజే దాదాపు 42మంది మృతి చెందారు. ఒక్క వరంగల్‌లోనే అత్యధికంగా 20మంది మృతి చెందగా, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10మంది, కరీంనగర్‌లో 8 మంది, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున మృత్యువాతపడ్డారు. రాబోయే రోజుల్లో కూడా 43 నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అధికారులు హెచ్చరించారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్నం వరకు ఎండలు దంచికొట్టగా, సాయంత్రం మాత్రం అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిశాయని వివరించింది. ముఖ్యంగా నల్లగొండ, వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసినట్టు తెలిపింది. కామారెడ్డి, మెదక్, పెద్దపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో మోస్తరు వాన కురువగా, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్‌లో భారీ వర్షం కురిసినట్టు పేర్కొన్నది.

## అట్టహాసంగా కాకుండా
# ఆన్‌లైన్‌లో మహానాడు
### టిడిపి పాలనా విజయాలు ప్రజలకు వివరిస్తాం
### ఎమ్మెల్యే బోంగా ఉమ వెల్లడి

ఏఎం న్యూస్ / హైదరాబాద్ : రాష్ట్ర, దేశ పరిస్థితుల దృష్ట్యా ఈసారి మహానాడును అట్టహాసంగా కాకుండా ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు తెలిపారు. సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానెల్స్ ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నామని తెలిపారు. జూమ్ యాప్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 1870 క్లస్టర్లలో ఒకేసారి ఈ కార్యక్రమం నిర్వహించడం ఒక రికార్డుగా నిలవబోతోందని అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'గత 23-24 నెలల పరిపాలనలో యువత కోసం మెగా డీఎస్సీ ద్వారా 17,000 నుంచి 18,000 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశాం'.. 'గ్రూప్ 4, ఎస్ఐ, 5 వేల కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాము. చదువు మధ్యలో ఆపేసిన వారికి.. స్వయం ఉపాధి పొందాలనుకునే వారికి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇచ్చి బ్యాంకు సపోర్టుతో రుణాలు అందిస్తున్నాము. ఈసారి మహానాడు 'మహిళా శక్తి' థీమ్ మీద జరుగబోతోంది. దీని ముఖ్య ఉద్దేశం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే. డ్వాక్రా మహిళలకు ఎటువంటి హామీ లేకుండా 10 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాము. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నాము'.. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చుదానికి కఠిన చర్యలు తీసుకుంటున్నాము. డ్రగ్స్ వాడకాన్ని వెంటనే గుర్తించేలా పోలీసులకు 'స్పాట్ అనాలసిస్' కిట్లను అందించాము. ఈసారి మహానాడులో రైతులకు, బీసీ, ఎస్సీ, మైనారిటీ వర్గాలకు సంబంధించి ప్రత్యేక తీర్మానాలు చేయబోతున్నాము' అని తెలిపారు.

## టిడిపి కార్యాలయంలో మహానాడు ఏర్పాట్లు

ఈ మహానాడు గిన్నిస్ రికార్డు ఎక్కబోతోంది
టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ధీమా

ఏఎం న్యూస్ / హైదరాబాద్ : తెలుగుదేశం పార్టీ ఈసారి నిర్వహించే మహానాడు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో ఎక్కబోతుందని ఆంధ్రప్రదేశ్ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 1875 క్లస్టర్లలో పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగే మహానాడుతో అనుసంధానం కాబోతున్నారని పేర్కొన్నారు. మంగళవారంమంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో మహానాడు ఏర్పాట్లని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడారు. ఇప్పటివరకు 1851 క్లస్టర్లతో సాంకేతికంగా మ్యాపింగ్, అనుసంధానం పూర్తయిందని తెలిపారు. మిగతా 24 క్లస్టర్లలో నెట్ కవరేజ్ లేకపోవడంతో వారందరిని మండల కేంద్రాలకు తీసుకువచ్చి మహానాడులో పాల్గొనే విధంగా చేస్తున్నామని వివరించారు. మొత్తం 20 తీర్మానాలు రెండు రోజుల్లో పూర్తిచేస్తున్నామని పల్లా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. ఈ తీర్మానాలపై రెండు రోజుల్లో 65 నుంచి 80 మంది వరకు మాట్లాడుతారని చెప్పారు. మహిళలే కేంద్రంగా ఈసారి మహానాడు జరగనుందని వెల్లడించారు. రాబోయే రోజుల్లో 33 శాతం రిజర్వేషన్లు మహిళలకు వస్తాయని చెప్పారు. ఏపీలో అభివృద్ధికి, సంక్షేమానికి అడ్డుపడటం, రాజధాని అమరావతి, పోలవరంపై జగన్ అండ్ కో చేసే కుట్రలపై మాట్లాడతామని అన్నారు. వైసీపీ హయాంలో చేసిన అరాచకాలపై కూడా మహానాడులో చర్చిస్తామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో వైసీపీ వ్యవహరిస్తున్న తీరును కూడా ప్రజలకు వివరించాల్సిన బాధ్యత తమపై ఉందని తెలిపారు. మహానాడులో జగన్ అండ్ కో ప్రజా వ్యతిరేక చర్యలపై చర్చించడంతో పాటు తీర్మానం కూడా చేస్తామని వెల్లడించారు. ఈ మేరకు రాజకీయ తీర్మానం కూడా ఉంటుందని వివరించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మహానాడు జరుగుతుందని చెప్పుకొచ్చారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మహానాడుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని తెలిపారు. సాంకేతికంగా కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అనుసంధానం చేశామని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## ఒడిషాలో విషాదకర ఘటన
## సెప్టిక్ ట్యాంక్ కూలి ఆరుగురు కూలీల మృతి

ఏఎం న్యూస్ / హైదరాబాద్ : ఒడిశాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. కళహండి జిల్లాలో నిర్మాణంలో ఉన్న సెప్టిక్ ట్యాంక్‌లోకి దిగిన ఆరుగురు వ్యక్తులు మృతి చెందారు. ఊపిరాడకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. కళహండి జిల్లాలోని గౌడ కర్లాంకుంట గ్రామంలో నిర్మాణంలో ఉన్న సెప్టిక్ ట్యాంక్‌లో సెంట్రింగ్ తీయడానికి మేస్త్రి దిగాడు.సెప్టిక్ ట్యాంక్‌లోకి దిగి సెంట్రింగ్ తీస్తున్న సమయంలో అది కూలిపోయింది. దీంతో మేస్త్రి అందులో చిక్కుకుపోయాడు. మేస్త్రిని కాపాడేందుకు మరో ఐదుగురు సెప్టిక్ ట్యాంక్‌లోకి దిగారు. లోపలికి దిగిన ఆ ఐదుగురు కూడా ఊపిరాడక ప్రాణాలు కోల్పోయారు. గ్రామస్థులు వెంటనే స్పందించి మొత్తం ఆరుగురిని వెలికి తీశారు. హాస్పిటల్‌కు తరలించారు. హాస్పిటల్‌కు తరలించే సమయానికే వారు ప్రాణాలు కోల్పోయినట్టు వైద్యులు ధ్రువీకరించారు. చనిపోయిన వారిలో ముగ్గురు మేస్త్రిలు, ఒక కార్మికుడు, ఇంటి యజమాని, అతడి కుమారుడు ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ ప్రారంభించారు.

## శిరాజ్‌సింగ్ అప్నాపన్ పుస్తకావిష్కరణ

ఆవిష్కరించిన మాజీ ప్రధాని దేవేగౌడ
వెంకయ్య తదితర ప్రముఖుల హాజరు

ఏఎం న్యూస్ / హైదరాబాద్ : కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రచించిన 'అప్నాపన్: మై ఎక్స్‌పీరియన్స్ విత్ నరేంద్ర మోదీ' పుస్తకావిష్కరణ కార్యక్రమం దేశ రాజధాని ఢిల్లీలో ఘనంగా జరిగింది. అప్నాపన్ పుస్తకాన్ని మాజీ ప్రధాని హెచ్.డి.దేవెగౌడ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశానికి అప్నాపన్ పుస్తకాన్ని శివరాజ్ సింగ్ అంకితం చేశారు. దేశాభివృద్ధికి నరేంద్ర మోదీ చేస్తున్న కృషి, ఆయనతో తన అనుభవాలను ఈ పుస్తకంలో కేంద్ర మంత్రి పొందుపరిచారు. పుస్తకావిష్కరణ అనంతరం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'రైతు కుటుంబం నుంచి శివరాజ్ సింగ్ చౌహాన్ వచ్చారు. 17 ఏళ్ల పాటు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. దేశంలో ప్రముఖ ముఖ్యమంత్రిగా శివరాజ్ సింగ్ పేరు తెచ్చుకున్నారు. ఉచిత పథకాలకు నేను వ్యతిరేకం. రాష్ట్రాలు తమ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోవాలి. ప్రజలకు విద్య, ఆరోగ్యం అందించాలి. మోదీ అంటే 'మేకింగ్ ఆఫ్ ఇండియా డెవలప్‌మెంట్' అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేశ్, పలువురు టీడీపీ ఎంపీలు, ఎన్డీఏ నేతలు హాజరయ్యారు.

## మరోమారు పెరోల్‌పై బయటకు డేరాబాబా

9 ఏళ్లలో 16 సార్లు పెరోల్ పొందిన గుర్మీత్

ఏఎం న్యూస్ / హైదరాబాద్ : అత్యాచార కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్న డేరా సచ్చా సౌదా అధిపతి గుర్మీత్ రామ్ రహీమ్ అలియాస్ డేరా బాబా మరోసారి 30 రోజుల పెరోల్‌పై విడుదలయ్యారు. హరియాణాలోని సునారియా జైలు నుంచి మంగళవారం బయటకు వచ్చారు. 2017లో శిక్ష పడిన తర్వాత ఆయనకు 16వసారి పెరోల్ లభించడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. తన శిష్యురాళ్లు ఇద్దరిపై అత్యాచారానికి ఒడిగట్టిన నేరానికి 20 ఏళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్న డేరా సచ్చా సౌదా అధిపతి గుర్మీత్ మరోసారి పెరోల్‌పై విడుదలయ్యారు. 2017లో అతడికి శిక్ష పడిన నాటినుంచి పెరోల్‌పై తాత్కాలికంగా విడుదలవడం ఇది 16వ సారి. శిక్ష అనుభవిస్తున్న గత 9 ఏళ్లలో 400 రోజులకు పైగా అతడు జైలు బయటే గడిపాడు. ప్రస్తుత పెరోల్ కాలంలో డేరా బాబా సిర్సాలోని డేరా సచ్చా సౌదా ప్రధాన కార్యాలయంలోనే ఉంటారని న్యాయవాది జితేందర్ ఖురానా తెలిపారు. 2002లో ఒక జర్నలిస్టు హత్య కేసులో ప్రత్యేక సీబీఐ కోర్టు డేరా బాబాకు యావజ్జీవ కారాగార శిక్ష విధించగా.. ఏడేళ్ల జైలు జీవితం తర్వాత నిర్దోషిగా విడుదలయ్యారు. ఆ తర్వాత, తన శిష్యురాళ్లపై లైంగిక వేధింపుల కేసులో 2017లో గుర్మీత్‌కు 20 ఏళ్ల జైలు శిక్ష విధించారు. నాటినుంచి జైల్లోనే ఉంటున్నాడు. 2020 నుంచి ఇప్పటివరకు వివిధ కారణాలతో 16 సార్లు పెరోల్‌పై విడుదలై.. రోజులతరబడి బయటే తిరుగుతున్నారు. ఇప్పటికి గుర్మీత్ శిక్ష ప్రారంభమై 9 ఏళ్లు అవుతోంది. ఈ 9 ఏళ్ల కాలంలో ఆయన 400 రోజులకు పైగా జైలు బయటే గడిపారు. ప్రస్తుత పెరోల్ కాలంలో గుర్మీత్.. సిర్సాలోని డేరా సచ్చా సౌదా ప్రధాన కేంద్రంలో ఉండనున్నారు. అధికారులు కఠిన నిఘా మధ్య ఆయనను అక్కడికి తరలించినట్లు సమాచారం. గతంలో ఎన్నికల సమయాల్లో కూడా రామ్ రహీమ్‌కు పెరోల్ మంజూరు కావడం వివాదాస్పదమైంది. ప్రతిపక్ష పార్టీలు దీనిపై పలుమార్లు అభ్యంతరం వ్యక్తం చేశాయి. రామ్ రహీమ్ విడుదలయ్యే ప్రతిసారీ ఆయన అనుచరులు పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా ఈసారి కూడా హరియాణా పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు.

# హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ఏకైక లక్ష్యం

ఏ ఎం న్యూస్ కూకట్పల్లి : హైదరాబాద్ నగరాన్ని విశ్వం నగరంగా తీర్థది తీర్చిదిద్దడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుకుందని తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇందుకుగాను హైదరాబాద్ విశ్వ నగరంగా రూపొందాలంటే కలుషితం కాని త్రాగునీరు, రహదారులు, విద్యుత్తు డ్రైనేజీ వ్యవస్థ వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని కైతలా పూర్ లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను 62 మంది నిరు పేదలకు కేటాయించగా బుధవారం జరిగిన పంపిణీ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. దీనికి సంబంధం చిన పట్టాలను మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అంద జేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపేట వేయడం జరుగుతుందని ఇందులో భాగం గానే ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, పెట్రోల్ బంకుల కేటాయింపు, నూతనంగా కొనుగోలు చేసే బస్సులను మహిళా సంఘాలకు కేటాయించి తద్వారా వారు ఆర్థికంగా ఎదిగేందుకు ఎన్నో పథకాలను చేపట్టిందన్నారు. చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ కార్య్ర కమం తీసుకోవడం జరిగిందన్నారు. కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ మాట్లాడుతూ కూకట్పల్లిలో నియోజకవర్గంలో ఎక్కువ శాతం నిరు పేదలే ఉన్నారని వారికి అధిక మొత్తంలో నిధులు కేటాయించాలని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కట్టించాలని మంత్రికి విన్నవించారు.



కార్యక్రమంలో ప్రభుత్వవిప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, కలెక్టర్ మనో చౌదరి, జోనల్ కమిషనర్, ఎమ్మార్వో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రాజ్యసభ హౌస్ కమిటీ చైర్మన్‌గా
# డాక్టర్ కె. లక్ష్మణ్ బాధ్యతల స్వీకారం..
### - సమర్థుడికి దక్కిన గౌరవం : పెరిక సురేష్

ఏఎం న్యూస్ / హైదరాబాద్ :



రాజ్యసభ హౌస్ కమిటీ చైర్మన్‌గా డాక్టర్ కె. లక్ష్మణ్ బాధ్యతలు స్వీకరించడం పట్ల బీజేపీ ఓబీసీ మోర్చా సోషల్ మీడియా నేషనల్ మెంబర్ పెరిక సురేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ లక్ష్మణ్ తన కొత్త బాధ్యతలను సమర్థవంతంగా పూర్తిగా నిర్వర్తిస్తారనే పూర్తి విశ్వాసం ఉందన్నారు. డాక్టర్ లక్ష్మణ్‌ను హౌస్ కమిటీ చైర్మన్‌గా నియమించినందుకు బీజేపీ అత్యున్నత జాతీయ నాయకత్వానికి పెరిక సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పట్ల అంకితభావంతో, కష్టపడి పనిచేసిన నాయకుడికి తగిన గౌరవం దక్కిందని పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యుడిగా డాక్టర్ లక్ష్మణ్ ప్రజలకు సంబంధించిన అనేక కీలక సమస్యలను సభలో నిరంతరం ప్రస్తావిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడుతున్నారని సురేష్ తెలిపారు. తెలంగాణలో బీజేపీ బలాన్ని విస్తరించడంలో ఆయన పాత్ర ఎంతో కీలకమైందన్నారు. తెలంగాణ నేలపై జన్మించిన డాక్టర్ లక్ష్మణ్ తన కఠోర శ్రమ, రాజకీయ అనుభవంతో జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు సాధించారని కొనియాడారు. లక్ష్మణ్ ఎప్పుడూ తన బాధ్యతల పట్ల అత్యంత గంభీరతతో వ్యవహరిస్తారని, క్రమశిక్షణతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని సురేష్ అన్నారు. రాజ్యసభ కార్యదర్శి సోమశేఖర్, ఇతర సీనియర్ అధికారుల సమక్షంలో డాక్టర్ లక్ష్మణ్ మంగళవారం రాజ్యసభ హౌస్ కమిటీ చైర్మన్‌గా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.

## పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో
# సభ్యత్వ నమోదు ప్రక్రియ..

(మొదటి పేజీ తరువాయి)



ఈ మెంబర్‌షిప్ డ్రైవ్ 100 శాతం విజయవంతం కావడానికి స్థానిక ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి, మాణిక్ రావు, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్ రెడ్డి, క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, శశిధర్ రెడ్డి, మాజీ చైర్మన్లు ఒంటేరు ప్రతాపరెడ్డి, దేవి ప్రసాద్, ఎర్రోళ్ల శ్రీనివాస్, సమన్వయకర్తలు, మెదక్ జిల్లా మెంబర్‌షిప్ ఇన్‌చార్జి బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో 'ఫార్మ్ టు హోమ్' విధానం

రైతుల నుంచి నేరుగా ప్రజలకు ఉత్పత్తులు
అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు

ఏఎం న్యూస్ / హైదరాబాద్ : రాష్ట్రంలో 'ఫార్మ్ టు హోమ్' విధానాన్ని అమలు చేయాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు చేరేలా కొత్త మార్కెటింగ్ వ్యూహాన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల రైతులకు మెరుగైన ధరలు లభించడంతో పాటు మధ్యవర్తుల ప్రభావం తగ్గుతుందని చెప్పారు. వ్యవసాయ అనుబంధ రంగాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వ్యవసాయం, ఆక్వా, పశుసంవర్ధక రంగాలను మరింత బలోపేతం చేసే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా దేవరపల్లి మండలం యడవోలు సమీపంలో 'కోకో సిటీ' ఏర్పాటు చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. అలాగే ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు జులై నెలలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. కడప జిల్లా పులివెందులలో నిర్మాణంలో ఉన్న ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను మంజూరు చేసినట్లు సీఎం పేర్కొన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యత పరిశీలనకు ఈ ల్యాబ్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఆక్వా రంగానికి ప్రోత్సాహంగా కొత్త ఆక్వా కనెక్షన్లకూ విద్యుత్ సబ్సిడీ వర్తింపజేయనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. అలాగే మత్స్యకారుల సంక్షేమం కోసం 200 మెకనైజ్డ్ బోట్ల కొనుగోలుకు ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. రైతులు, మత్స్యకారులు, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## ప్రొద్దుటూరులో టిడిపి వర్గాల మధ్య ఘర్షణ

లాఠీఛార్జ్ చేసి అదుపు చేసిన పోలీసులు

ఏఎం న్యూస్ / హైదరాబాద్ : వైఎస్ఆర్ కడప జిల్లా ప్రొద్దుటూరులో మంగళవారం ఉద్రిక్తత చోటు చేసుకుంది.కడప జిల్లా ప్రొద్దుటూరులో అధికార టీడీపీకి చెందిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, మరో నేత ప్రవీణ్ రెడ్డి వర్గాల మధ్య తీవ్ర ఆధిపత్య పోరు రచ్చకెక్కింది. ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కుమారుడు కొండారెడ్డి భాగస్వామిగా ఉన్న ఎస్.ఎస్.షాపింగ్ మాల్ వద్ద రెండు వర్గాలు పరస్పరం రాళ్ల దాడికి పాల్పడ్డాయి. షాపింగ్ మాల్‌ను ప్రభుత్వ అనుమతులకు వ్యతిరేకంగా నిర్మించారంటూ ఇటీవల తెదేపా మాజీ ఇంఛార్జి ప్రవీణ్ మీడియా సమావేశంలో ఆరోపించారు. ఫర్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు తనిఖీకి వచ్చారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, ప్రవీణ్ వర్గీయులు మాల్ వద్దకు చేరుకున్నారు. ఇరు వర్గాలు పరస్పరం రాళ్లదాడికి దిగాయి. పోలీసులు లాఠీఛార్జి చేసి ఇరు వర్గాలను చెదరగొట్టారు. స్థానిక ఎస్.ఎస్. షాపింగ్ మాల్ నిర్మాణంలో నిబంధనలు ఉల్లంఘించారంటూ ప్రవీణ్ రెడ్డి చేసిన ఫిర్యాదుపై ఫైర్ సేఫ్టీ అధికారులు తనిఖీలకు రావడంతో ఈ వివాదం మొదలైంది. సదరు మాల్‌లో ఎమ్మెల్యే కుమారుడు కొండారెడ్డి భాగస్వామి కావడంతో, తనిఖీల సమయంలో ఇరు వర్గాల అనుచరులు అక్కడికి భారీగా చేరుకున్నారు. ఈ క్రమంలో ఇరు పక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుని, పరస్పరం రాళ్లు రువ్వుకునే వరకు వెళ్ళింది. ఈ ఘర్షణతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురికాగా, సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగి పరిస్థితిని అదుపు చేయడానికి లాఠీఛార్జ్ చేసి ఇరు వర్గాలను చెదరగొట్టారు. ప్రస్తుతం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఖనిజాల తవ్వకం, శుద్ధిపై కీలక ఒప్పందం

క్వాడ్ విదేశాంగ్ మంత్రులు సమావేశంలో ఎంఓయూ

ఏఎం న్యూస్ / హైదరాబాద్ : కీలక ఖనిజాల తవ్వకం, శుద్ధి సరఫరాలను సురక్షితం చేసే ఫ్రేమ్‌వర్క్‌కు సంబంధించిన ఒప్పందంపై భారత్- అమెరికాలు సంతకాలు చేశాయి. మంగళవారం న్యూఢిల్లీలో క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం జరిగింది. ఈ సమావేశం సందర్భంగా అమెరికా- భారత్‌ల మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా ఇది చాలా సమయోచితమైన ? కీలకమైన విషయం అని అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో సమక్షంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. ఈ ఒప్పందం పటిష్టమైన, వైవిధ్యభరితమైన సరఫరా గొలుసులను బలోపేతం చేస్తుందని, ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు కీలక ఖనిజాలు, అరుదైన మూలకాల్ని తవ్వి తీయడానికి, వాటి నిర్వహణకు కీలకమని విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపారు. ఎన్నో సవాళ్లు, అదే సమయంలో ఎన్నో అవకాశాలు ఉన్న ఈ ప్రపంచంలో భారత్ ? అమెరికాల మధ్య ఉన్న సహకారం ఎంత సన్నిహితంగా ఉందో చెప్పడానికి ఇది మరో నిదర్శనం అని ఆయన అన్నారు. ఇక మార్కో మాట్లాడుతూ.. రూబియో అమెరికా ? భారతదేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యం.. అది ఇరు దేశాల జాతీయ ప్రయోజనాలకు ముఖ్యమైనదని ఆయన అన్నారు. మన అవిష్కరణ ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైన కీలక ఖనిజాలు, సరఫరా గొలుసులకు ఇది దీర్ఘకాలిక విశ్వసనీయతనిస్తుంది.

# యాదగిరిగుట్ట వర్తక సంఘం రద్దు చేసి టెండర్లు వేయాలి

## – దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట యాదాద్రి పరిరక్షణ కమిటీ ధర్నా..

ఏ ఎం న్యూస్ ఓయూ:

యాదగిరిగుట్ట కొండపై కొనసాగుతున్న వర్తక సంఘాన్ని తక్షణమే రద్దు చేసి పారదర్శకంగా టెండర్లు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బొగ్గులకుంట లోని దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట బుధవారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావును కలిసి కమిటీ సభ్యులు వినతిపత్రం సమర్పించారు. యాదగిరిగుట్టలో నెల రోజులుగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, నిరుద్యోగ యువకులు కలిసి పోరాటం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం, అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరి ప్రయోజనాల కోసం ప్రభుత్వం మౌనం వహిస్తోందని ఆరోపించారు. యాదగిరిగుట్ట కొండపై ప్రస్తుతం కొనసాగుతున్న వర్తక సంఘాన్ని రద్దు చేసి టెండర్ విధానం అమలు చేస్తే దేవస్థానానికి రూ.20 నుంచి రూ.30 కోట్ల వరకు అదనపు ఆదాయం సమకూరుతుందని కమిటీ నాయకులు తెలిపారు. ఆ ఆదాయంతో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని పేర్కొన్నారు. తమ ఉద్యమానికి మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర నర్సయ్య గౌడ్ మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే వర్తక సంఘాన్ని రద్దు చేసి టెండర్ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాటబత్తిని ఆంజనేయులు, పల్లపు బాలయ్య, బండ రామస్వామి, దేవపూజ అశోక్, బుగ్గా ఆంజ నేయులు, కొన్నె సంజీవ్, బండి అనిల్, ముక్కెర్ల వెంకటేష్, నర్సింహా, కర్రె ప్రవీణ్, మాటూరి బాలయ్య, మిర్యాల కృష్ణ, పల్లపు రవి, దార నవీన్, దొమ్మాట ప్రభాకర్, మందోజ్ నరేష్, వాల్మీకి అజయ్, సుధాగాని శివ, మెరుగు వెంకటేష్, కర్రె శ్యామ్, లక్ష్మయ్య, గుండు కుమార్, లింగాల వెంకటేష్, పులగం నరేష్, కాంటెకర్ శ్రవణ్, కారుమించి నాగేందర్ రెడ్డి, గడ్డమీది శ్రీకాంత్, శ్రీనాథ్, బుదారం రమేష్, గణేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.





# వివి నగర్‌లోని వెంకటేశ్వర నగర్‌లో బస్తి దావకానను సందర్శించిన మాజీ కార్పొరేటర్ రంగారావు..

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానందనగర్ డివిజన్ వెంకటేశ్వర్ నగర్‌లో ఉన్న బస్తీ దవాఖానాను మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందుబాటులో ఉండేలా బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశారనీ, గతంలో ఈ దవాఖానాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సుమారు 60 రకాల వైద్య పరీక్షలు నిర్వహించేవారు అన్నారు. అలాగే అక్కడ పనిచేసే డాక్టర్లు, నర్సులు ఇతర సిబ్బందికి సకాలంలో జీతాలు చెల్లించేవారు అన్నారు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బస్తీ దవాఖానాల వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. ప్రజలకు అందుబాటులో ఉండే 60 రకాల పరీక్షల్లో ప్రస్తుతం కనీసం 20 రకాల పరీక్షలు కూడా నిర్వహించడం లేదని ఆరోపించారు. రేవంత్ సర్కార్ వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నామని గొప్పగా చెబుతున్నప్పటికీ, ఇక్కడ పరిస్థితి మాత్రం భిన్నంగా ఉందన్నారు. గత నాలుగు నెలలుగా డాక్టర్లు, నర్సులు ఇతర సిబ్బందికి జీతాలు అందక వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అయినప్పటికీ వారు తమ విధులను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ బాధ్యతాయుతంగా సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎర్ర లక్ష్మయ్య, ఆంజనేయులు, బాబు,శ్రీధర్,రాంబాబు, భీమ్, బాలయ్య, తిరుపతి రావు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా భారత తొలి ప్రధాని

# జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి..

## – నివాళులర్పించిన సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దీపక్ జాన్

ఏ ఎం న్యూస్ / హైదరాబాద్ :



భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి, స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతిని పురస్కరించుకుని నగరంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దీపక్ జాన్, జిల్లా కోశాధికారి నాగులూరి సాయిబాబా నేతృత్వంలో పలు ప్రాంతాల్లో నివాళులర్పించే కార్యక్రమాలు జరిగాయి. అబిడ్స్ జీపీఓ వద్ద ఉన్న జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహాలకు, చిత్రపటాలకు దీపక్ జాన్, నాగులూరి సాయిబాబా పూల మాలలు వేసి ఘనంగా అంజలి ఘటించారు. నవభారత నిర్మాణంలో నెహ్రూ చేసిన సేవలను ఈ సందర్భంగా కాం గ్రెస్ నాయకులు స్మరించుకున్నారు. ఈ నివాళులర్పించే కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కమిటీకి చెందిన ముఖ్య అధికార ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కర్నాటకంపై కాంగ్రెస్ అధిష్ఠానం దృష్టి

### డికెకు పగ్గాలు అప్పగించేందుకు రంగం సిద్ధం
### సిద్ధరామయ్యను రాజ్యసభకు పంపే యత్నం?

ఏఎం న్యూస్ / హైదరాబాద్ :

కర్ణాటకలో నాయకత్వ పోరుకు తెరపడనున్నట్టు కాంగ్రెస్ పార్టీ వర్గాల సమాచారం. సిఎం మార్పు లేదని బయటకు చెబుతున్నా, డికె శివకుమార్‌కు పగ్గాలు అందించేందుకు కాంగ్రెస్ రంగం సిద్దం చేసినట్లు తెలుస్తోంది. సిద్ధరామయ్య ప్రభుత్వం ఇటీవల మూడేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో మరోసారి నాయకత్వ సమస్య తెరపైకి వచ్చింది. పార్టీ అధిష్టానం సిద్ధరామయ్య, డీకేలను న్యూఢిల్లీకి పిలవడంతో ఎట్టకేలకు సమస్య కొలిక్కి వచ్చినట్టు చెబుతున్నారు. ముఖ్యమంత్రి పదవిని ఆశిస్తున్న ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు అధిష్టానం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు రాజ్యసభ సీటును ఆఫర్ చేసి కేంద్రంలో కీలక పాత్ర పోషించాల్సిందిగా కోరిందని తెలుస్తోంది. తగిన సమయం తీసుకుని నిర్ణయం చెప్పాల్సిందిగా ఆయనకు సూచించినట్టు చెబుతున్నారు. దీంతో సిద్ధరామయ్య రెండు, మూడు రోజుల్లో రాజీనామా చేసే అవకాశాలున్నాయని అంటున్నారు. కర్ణాటక నుంచి రాజ్యసభ, ఎమ్మెల్సీ ఎన్నికలపైనే ఢిల్లీ సమావేశంలో చర్చించినట్టు కాంగ్రెస్ అధిష్టానం చెబుతున్నప్పటికీ ఈ సమావేశంలో రాష్ట్రంలో నాయకత్వ మార్పిడిపై ప్రధానంగా చర్చ జరిగినట్టు చెబుతున్నారు. డీకే శివకుమార్‌కు అధికారాన్ని (సీఎం) బదిలీ చేసేందుకు అధిష్టానం ఏకగ్రీవంగా మద్దతు పలికిందని పార్టీ వర్గాలు తెలిపాయి. సుమారు 6 గంటల సేపు జరిగిన ఈ సమావేశంలో సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌తో పాటు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, రణ్‌దీప్ సూర్జేవాలా పాల్గొన్నారు. కర్ణాటకలో జరిగిన 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించింది. సీఎం పదవిని సిద్ధరామయ్య చేపట్టారు. అయితే డీకే శివకుమార్‌తో రెండున్నరేళ్లు చొప్పున పదవీకాలం పంచుకునేందుకు అప్పట్లో నిర్ణయం జరిగిందని ఆయన వర్గం చెబుతోంది. ఈ వాదనను సిద్ధరామయ్య తోసిపుచ్చారు. ఐదేళ్లూ తానే సీఎంగా ఉంటానని, అయితే అధిష్టానం నిర్ణయమే శిరోధార్యమని తరచు చెబుతున్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

### కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు

ఏఎం న్యూస్ / హైదరాబాద్ :

రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల విషయంలో పూర్తిగా విఫలం అయ్యిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన నిధులు కేంద్ర ప్రభుత్వానివా, రాష్ట్ర ప్రభుత్వానివా అన్న విషయంపై సమాధానం చెప్పాలన్నారు. ధాన్యం రవాణా ఖర్చులను కూడా పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరిస్తోందని బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం మధ్యవర్తిగా మాత్రమే వ్యవహరిస్తోందన్నారు. అయినప్పటికీ ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ఇకనైనా బేషజాలకు పోకుండా యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని కోరారు. అలాగే అన్ని రకాల వడ్లకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడమే లక్ష్యంగా 'రైతు గోస – బీజేపీ భరోసా' పేరుతో యాత్రలు నిర్వహిస్తున్నామని బండి సంజయ్ తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి బీజేపీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

# లింగంపల్లిలో జరిగే ఉచిత మెగా జాబ్ మేళాను ఉపయోగించుకోండి

## – నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు..

ఏ ఎం న్యూస్, పటాన్చెరు :




జాబులు కోసం రోడ్ల మీద తిరగకుండా, ఎవరిని పడితే వారిని అడగకుండా, కంపెనీల వద్దకెళ్లి టైం వేస్ట్ చేసుకోకుండా, ఆఫీస్ దగ్గరికి వెళ్లి వేకెన్సీ (ఖాళీలు) లేదు వారు చెప్పే వరకు వేచి చూడకుండా, నిరుద్యోగ యువత కోసం, కొత్తగా చదువు పూర్తయిన విద్యార్థిని విద్యార్థుల కోసం, జాబ్ కోసం ఎదురుచూస్తున్న వారికోసం ఉచిత రిజిస్ట్రేషన్‌తో నిరుద్యోగ యువతి యువకులకు గొప్ప శుభ వార్త చెబుతున్నారు. నిర్మాణ్ అనే స్వచ్ఛంద సంస్థ ఈ సంస్థ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం పటాన్చెరు నియోజకవర్గం లింగంపల్లిలో గురువారం ఉదయం మెగా జాబ్ మేళా నిర్వహించుచున్నారు. సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ స్పాట్ ఆఫర్ లెటర్ అని, ఈ కార్యక్రమం ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతుందని తెలిపారూ. ఈ ఉచిత మెగా జాబ్ మేళా జరిగే ప్రాంతం గీత థియేటర్ వీధిలో లేపాక్షి జూనియర్ కళాశాల ఎదురుగా (లింగంపల్లి, హైదరాబాద్ ) అని తెలిపారు. మా జాబ్ మేళాకి సంబంధించిన వివరాలు తెలుసుకోవాలనుకుంటేమొబైల్. 8328159525 ; 9392117624 నెంబర్లలో సంప్రదించాలని అన్నారు. ఈ జాబ్ మేళాలో 15 కంపెనీలు పాల్గొంటారని తెలిపారు. వాటిలో ప్రధానంగా ఐ టి (ఇంటర్న్‌షిప్) బ్యాంకింగ్ ఫార్మా బి పీ ఓ ఎలక్ట్రానిక్స్ వాయిస్, నాన్ వాయిస్ తదితర కంపెనీలు పెద్ద మొత్తంలో ఉద్యోగ అవకాశాలను సమకూర్చడానికి ముందుకు వస్తున్నాయని తెలిపారు.కావున ప్రతి ఒక్క నిరుద్యోగి ఈ అద్భుత అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు.

# తలారి వెంకటేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మిత్రులు

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



పుట్టినరోజు వేడుకలను కుటుంబ సభ్యుల మధ్య, మిత్రుల మధ్య, శ్రేయోభిలాషుల మధ్య జరుపుకోవడం ఉన్న ఆనవాయితీని గుర్తుపెట్టుకుని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, అందరిని చిరునవ్వుతో పలకరించే, లక్ష్మీ నరసింహా నగర్ ప్రజలకు సుపరిచితుడు, స్థానిక నివాసి (ఎల్ ఎన్ నగర్, యూసఫ్ గూడా డివిజన్) తలారి వెంకటేష్ పుట్టినరోజు(28/5/2026) సందర్భంగా బుధవారం సాయంత్రం ప్రత్యేక కేకు తీసుకొని, వారి నివాసానికి వెళ్లి, వారికి శాలువాతో సన్మానంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు యూసఫ్ గూడా డివిజన్) జూబ్లీహిల్స్ నియోజకవర్గం) బిఆర్ఎస్ పార్టీ వివిధ హోదాల, సీనియర్ నాయకులు, కార్యకర్తలు. ఈ సందర్భంగా తలారి వెంకటేష్ మాట్లాడుతూ ప్రత్యేకంగా జరిపిన ఈ పుట్టినరోజు వేడుకను నేను మర్చిపోలేని రోజు అని అన్నారు.

# దేశంలో అసహజ జనాభా మార్పు

### ఉన్నతస్తాయి కమిటీ ఏర్పాటు – హోంమంత్రి అమిత్ షా వెల్లడి

ఏఎం న్యూస్ / హైదరాబాద్ :

అక్రమ వలసలు, ఇతర కారణాలతో దేశంలో చోటుచేసుకుంటున్న 'అసహజ జనాభా మార్పు'పై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్టు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ 2025 ఆగస్టు 15న స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా చేసిన ప్రకటనకు అనుగుణంగా ఈ కమిటీని ఏర్పాటు చేసినట్టు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. ఈ కమిటీకి రిటైర్డ్ జడ్జి ప్రకాష్ ప్రభాకర్ నావోలేకర్ అధ్యక్షత వహిస్తారని, మాజీ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, ఆర్థికవేత్త డాక్టర్ షమికా రవి సభ్యులుగా ఉంటారని అమిత్‌షా తెలిపారు. కమిటీ మెంబర్‌గా హోం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ఉంటారని చెప్పారు. దేశవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న జనాభా మార్పులపై కమిటీ సమగ్ర మూల్యాంకనం చేసి పరిష్కారం సూచిస్తుందని అమిత్‌షా తెలిపారు. జనాభా మార్పు సమస్య భారతదేశ సార్వభౌమత్యం, జాతీయ భద్రత, సామాజిక సమతుల్యత, ఆదివాసీ సమాజాల పరిరక్షణకు పెను సవాలుగా మారిందన్నారు. మత, సామాజిక వర్గాల స్థాయిలో జనాభా మార్పుల సరళని కమిటీ విశ్లేషిస్తుందని చెప్పారు.

# అర్హులంతా ఓటరు జాబితాలో ఉండాల్సిందే

### అనర్హుల పేర్లను మాత్రమే తొలగించాలి
### సర్ ప్రక్రియపై ఎన్నికల అధికారి ఆదేశాలు

ఏఎం న్యూస్ / హైదరాబాద్ :

భారత ఎన్నికల సంఘం రాష్ట్రంలో త్వరలో చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పక్రియలో భాగంగా రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అలాగే అనర్హులైన ఓటర్ల పేర్లను తొలగించేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఐఏఎస్ ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని బిఆర్‌కెఆర్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, ఐఏఎస్, అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి, ఐఏఎస్, ఉప ప్రధాన ఎన్నికల అధికారి (ఎఫ్ఏసీ) జి.ఎస్. చారిలతో కలిసి ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిహెచ్ఎంసి కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్, ఐఏఎస్, మేడ్చల్?మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం. మను చౌదరి, ఐఏఎస్, సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు హాజరయ్యారు. మ్యాపింగ్ పక్రియ లో బూత్ స్థాయి అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నందున వారికి తగిన శిక్షణ ఇవ్వాలని సూచించారు. అలాగే పనివిధానంపై నిరంతరం సమీక్షిస్తూ, మ్యాపింగ్ పక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే అపార్టుమెంట్స్ సముదాయాలు, గేటెడ్ కమ్యూనిటీలపై ప్రత్యేక దృష్టి సారించి సర్ పక్రియ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో, ముఖ్యంగా మురికివాడలలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. పక్రియను మరింత సరళీతరం చేయడానికి ఎన్యూమరేషన్ ఫారాలు ఆంగ్లం, తెలుగు భాషాల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలాగే ఓటర్ల మ్యాపింగ్ పక్రియ సక్రమంగా జరిగేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పక్రియ నిర్వహణలో పాలుపంచుకుంటున్న క్షేత్రస్థాయి సిబ్బందిని ప్రోత్సహించేందుకు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అవార్డు అందజేయనున్నట్లు ప్రధాన ఎన్నికల అధికారి ప్రకటించారు.

# తెలుగుదేశం పార్టీ NTR ట్రస్ట్ భవన్‌లో మహానాడు

ఏ ఎం న్యూస్ ఓయూ:



తెలుగుదేశం పార్టీ తెలుగువారి ఇంటి పండుగ మహానాడు ఈనెల 27, 28 జరిగే పర్చువల్ మహానాడు సందర్భంగా తెలంగాణ తెలుగు దేశం పార్టీ NTR ట్రస్ట్ భవన్, హైదరాబాద్‌లో కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం తార్నాక డివిజన్ అధ్యక్షులు గండికోట విజయ్ కుమార్, టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధికార ప్రతినిధి కాసుల సుదర్శన్ రెడ్డి, అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షులు కాత విజయ్ కుమార్, ఆడహక్ మెంబర్ భాను ప్రకాష్ ,మెట్టుగూడ డివిజన్ అధ్యక్షులు తడక వినోద్ కుమార్, నగర్ యువత అధ్యక్షులు శ్యామ్ కుమార్, సీతాఫల్ మండి సీనియర్. నాయకులు విక్రమ్ ముదిరాజ్ , రామారావు, ప్రసాద్ రావు, బాలకృష్ణ, రాజు, అనిల్ తదితరులు ప్రచువల్ మహానాడుకు పాల్గొన్నారు.

# SIR అంశాన్ని రాజకీయ కోణంలో చూడటం తగదు

## – మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్

ఏ ఎం న్యూస్, ఓయూ:



SIR ఉప్పల్ నియోజకవర్గ చిలకనగర్ డివిజన్లో బీజేపీ BLA-1 పోతగాని గోపాల్ గౌడ్ అధ్యక్షతన సమావేశంలో మాజీ శాసనసభ్యులు NVSS ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు సంబంధించిన కీలకమైన ఎస్.ఐ.ఆర్ అంశంపై కాంగ్రెస్, టిఆర్ఎస్ (బీఆర్ఎస్) పార్టీలు అనవసరంగా రాజకీయం చేస్తున్నాయని తీవ్రంగా మండిపడ్డారు. చనిపోయిన వారి ఓట్లు తొలగించడం తప్పా, ఒక్కరికి మూడు చోట్ల నాలుచోట్ల ఓట్లు ఉంటే తొలగించడం తప్పా,అని చీమూ ప్రభాకర్ అన్నారు. రాజకీయ కోణం కరెక్ట్ కాదు: ప్రజా ప్రయోజనాలతో ముడిపడి ఉన్న SIR అంశాన్ని కేవలం రాజకీయ కోణంలో చూడటం ఎంతవరకు సమంజసం కాదని ఆయన ప్రశ్నించారు. ప్రతి విషయాన్ని రాజకీయం చేయడం ఆయా పార్టీల సంకుచిత స్వభావానికి నిదర్శనమన్నారు. పక్షపాత ధోరణి వీడాలి: కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు తమ రాజకీయ ఉనికి కోసమే ఈ అంశాన్ని వాడుకుంటున్నాయని, ఇది ఏమాత్రం కరెక్ట్ కాదని హితవు పలికారు. ప్రజల పక్షాన పోరాటం, ఇటువంటి చౌకబారు రాజకీయాలను పక్కనబెట్టి, సమస్యల పరిష్కారానికి నిజాయితీగా కృషి చేయాలని, ప్రజల ప్రయోజనాలే పరమావధిగా అందరూ ముందుకు సాగాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొరిగే కృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ సతీష్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు దత్త సాయి, సీనియర్ నాయకులు బాలచందర్, గోనే అంజయ్య, గోనె శ్రీకాంత్, భరత్ రెడ్డి, BLA 2,లు మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణను అవమానించే

# హక్కు ఎవరికీ లేదు: మన్నెగోవర్ధన్ రెడ్డి..

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :




తెలంగాణ రాష్ట్రం షాద్‌నగర్ గడ్డలో పుట్టి, తెలంగాణ మట్టిలో పెరిగి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మెప్పుకోసం "డిక్షనరీలో తెలంగాణ అనే పదం లేదు" అని మాట్లాడటం బక్కని నర్సింహులు అజ్ఞానానికి నిదర్శనమని ఖైరతాబాద్ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ మన్నె గోవర్ధన్ రెడ్డి మీడియాతో బుధవారం మాట్లాడుతూ మండిపడ్డారు. అమరుల ఆత్మబలిదానాలతో, కోట్లాది ప్రజల పోరాటంతో సాధించుకున్న తెలంగాణను అవమానించే హక్కు ఎవరికీ లేదన్నారు. తెలంగాణ అనేది కేవలం ఒక పదం కాదని,అది ప్రజల ఆత్మగౌరవం, భాష, యాస, సంస్కృతి అని పేర్కొన్నారు. చంద్రబాబు మెప్పుకోసం తెలంగాణ గౌరవాన్ని తాకట్టు పెట్టే నాయకులను ప్రజలు ఎప్పటికీ క్షమించరని మన్నె గోవర్ధన్ రెడ్డి హెచ్చరించారు.

# జలమండలి ఎండికి వినతి పత్రం సమర్పించిన టీబీజెఏసి చైర్మన్ గోసుల శ్రీనివాస్ యాదవ్, వారి టీం

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వం లెక్కలు ప్రకారం గ్రేటర్ హైదరాబాద్‌లో 1,476 స్లమ్స్, నోటిఫైడ్ స్లమ్స్: 1,179, కోర్ ఏరియా: 985 స్లమ్స్ , మొత్తం స్లమ్ జనాభాలో 66% శివారు ప్రాంతాలు: 491 స్లమ్స్ – 34% జనాభాతో పాటు మొత్తం స్లమ్ జనాభా: 17,36,152 మంది ఉన్నారు అని ,చాలా బస్తీలకు 2, నుండి 3 రోజులకు ఒక్కసారి, అది కూడా 30 నిమిషాలు మాత్రమే నీళ్లు వస్తున్నాయి అని ,వేసవిలో పరిస్థితి మరీ దారుణం.నాణ్యత లేని నీరు నల్లాల్లో వచ్చే నీరు ఎర్రగా, బురదగా, దుర్వాసనతో ఉంటోంది. డ్రైనేజీ నీరు కలుస్తున్నాయి అని, వివిధ రకాల సమస్యలను వినతిపత్రంగా చేసి బుధవారం జలమండలి ఎండి అశోక్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు చైర్మన్ గోసుల శ్రీనివాస్ యాదవ్ (తెలంగాణ బస్తి జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్). ఈ కార్యక్రమంలో టీబీజెఏసి వైస్ చైర్మన్స సల్ల శ్రీనివాస్ యాదవ్(గణపతి కాంప్లెక్స్), రాములు, బాలన్న ,జూబ్లీహిల్స్ నియోజకవర్గం చైర్మన్ నాగరాజు.,యూత్ జేఏసీ చైర్మన్ సాయికుమార్ వైస్ చైర్మన్ మహేష్ . కార్తీక్ . కార్తీక్ లు కలిసి జలమండలి ఎండి అశోక్ రెడ్డి కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ వినతి పత్రంలో వివిధ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు లిఖిత పూర్వకంగా రాసి వాటిని పరిష్కరించాల్సిందిగా కోరారు.

# ఈద్ ఉల్ అజ్హాకు సర్వం రెడీ..

## – జూబ్లీహిల్స్ మత పెద్దలు..

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



బక్రీద్ పండుగ మహ్మద్ (ఈద్ ఉల్ అజ్హా) ప్రవక్త పూర్వికుడైన హజరత్ ఇబ్రహీం త్యాగానికి ప్రతికగా జరుపుకుంటారు. ఇస్లాం మతంలో అత్యంత పవిత్ర మైన దినం. అటువంటి బక్రీద్ పండుగను గురువారం (28/5/2026) ఘనంగా జరుపుకుంటామని, జూబ్లీ హిల్స్ నియోజకవర్గం లోని ముస్లిం మత పెద్దలు ఏ ఎం న్యూస్ మీడియాతో పేర్కొన్నారు.